# నిరుపేదల సొంత ఇంటి కలకు శ్రీకారం



**నందిగామ జూన్1 ప్రభాతవార్త:** నందిగామ మండలంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కోసం వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఊరురా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వెంకమ్మగూడ, చేగూర్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. తాహసిల్దార్ రాజేశ్వర్, మాజీ ఎంపీపీలు ఏం ప్రియాంక గౌడ్, ఏం శివశంకర్ గౌడ్, పసుల బుచ్చయ్య, కొమ్ము కృష్ణ, డికుమార్ గౌడ్, కోడిచెర్ల రవీందర్ రెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, కావలికృష్ణ, జటావ త్‌రాజు నాయక్, అంబటి ప్రభాకర్, బుయ్యని వీరేందర్, మంకాల శ్రీశైలం, గుండాల వేణు, సాములయ్య, ఆవుల మంద శివ, బుగ్గ శ్రవణ్ ,చేగూరు శేఖర్, సాలయ్య, మల్లపురం యాదయ్య, వడ్డే శ్రీను, ఎం శ్రీనివాస్ గౌడ్, మీసేవనర్సింలు, అశోక్, మహబూబ్, అన్వర్‌భాష, సీతారాం, నీరటి రవీందర్, చిలకమర్రి నర్సింలు, జట్ట శ్రీశైలం, బిచ్చ, లక్ష్మణ్ నాయక్, వెంకటేష్ నాయక్, తదితరులున్నారు.





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# బక్రీద్ సందర్భంగా విస్తృతంగా తనిఖీలు

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈనెల 7న బక్రీద్ పండుగ నేపథ్యంలోరాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు ఆదేశాల మేరకు అవుషాపూర్ సమీపంలోని కేపాల్‌బస్టాండ్‌వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. బక్రీద్ సందర్భంగా ఆవులను హైదరాబాద్ నగరానికి తరలించేఅవకాశాలుఉండటంతో పోలీసులుగట్టి నిఘా పెట్టి గోవుల అక్రమణను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చెక్‌పోస్టు వద్ద వాహనాలను ఆపి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. వరంగల్ జిల్లా నుంచి బీబీనగర్ మండలం కొండమడుగు పశువుల సంత నుంచి ఆవులను కొనుగోలుచేసినగరానికితరలిస్తారనే సమాచారంతో పోలీసులు రాత్రి పూట రవాణాపై నిఘాపెట్టారు. చెక్‌పోస్టును మల్కాజ్‌గిరి ఇంచార్జ్ డిసిపి అరవింద్‌బాబు, ఏసీపీ చక్రపాణిలు సందర్శించి సిబ్బందికి పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఇన్‌స్పెక్టర్లు పందిరి పరుశురాం, డిఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డిలు ఉన్నారు.

## దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### ప్రజా సంఘాల నేతలు



గ్రామాన్ని సందర్శించిన ప్రజాసంఘాల నేతలు

**తాండూరు, జూన్ 1, ప్రభాతవార్త :** దళితుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని వారిపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్టు చేయ్యాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్‌కుమార్ మే 18న వివాహం చేసుకొని అదే రోజు రాత్రి గ్రామంలో పెళ్లి ఊరేగింపు నిర్వహిస్తుండగా .. ఊరేగింపు అడ్డుకొని దళితులపై దాడి చేసిన ఘటనపై వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ హక్కుల పోరాట సంఘం, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ పూలే సంఘం నాయకుల బృందం ఆదివారం బెల్కటూర్ గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించి జరిగిన ఘటనపై వాస్తవాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ.. దళిత పెళ్లి కూమారుని ఊరేగింపును అడ్డుకొని, దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను పెత్తందార్లు కాలరాస్తున్నా.. ప్రభుత్వం, పోలీసు అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ ఆట్రాసిటి చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు ఎం వెంకటయ్య, కే శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్య, ఆయా సంఘాల నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు




అవతరణ దినోత్సవానికి సిద్ధంచేసినసభాప్రాంగణం

**మేడ్చల్, జూన్1:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉదయం 9.00 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం 8.10 గంటలకు కీసర చౌరస్తా వద్ద తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి, అనంతరం కలెక్టరేటుకు చేరుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఇందుకు గాను కలెక్టరేటులో అవసరమైన ఏర్పాట్లు జరుగుచున్నవి. సభావేదిక, బ్యారీకేడ్లు, వీఐపీలు, అధికారులు, మీడియా ప్రతినిధులు కూర్చునేందుకు వీలుగా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుచున్నది. రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులకుఆస్కారం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగే వేడుకలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉపన్యసించి, అవార్డులు సైతం ప్రధానం చేస్తారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరిగే వేడుకలకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ప్రజలు, రాజకీయ నాయకులు, సీనియర్ సిటిజన్స్ అందరు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు

## రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:** ఈనెల 3 నుంచి 13 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఘట్‌కేసర్ మండల తహశీల్దార్ డిఎస్.రజిని తెలిపారు. భూభారతి చట్టం పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు ఈచట్టంపై సమగ్ర అవగాహనను కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆమె తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలో మంగళవారం నుంచి పాత గ్రామపంచాయతీ, డ్వాక్రా, పాఠశాల భవనాల ఆవరణల్లో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా పరిశ్రమల భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ మాలతీ పర్యవేక్షణలోతహశీల్దార్ డిఎస్.రజిని, నాయబ్ తహశీల్దార్ టి.రాజేందర్‌ల ఆధ్వర్యంలో రెండు బృందాలు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈనెల 3న ఎదులాబాద్ పాత గ్రామపంచాయతీ భవనం, ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయం, 4నకొర్రెములపాత గ్రామపంచాయతీ భవనం, కొండాపూర్ పాత గ్రామపంచాయతీ భవనం, 5న ప్రతాపింగారంపాతగ్రామపంచాయతీ భవనం, పడమటిసాయిగూడ ప్రభుత్వ పాఠశాల భవనం, 6న అవుషాపూర్ పాత గ్రామపంచాయతీ భవనం, కాచవానిసింగారంపాత గ్రామపంచాయతీ భవనం, 9న అంకుశాపూర్ పాత గ్రామపంచాయతీ భవనం, ముత్వెల్లిగూడ ప్రభుత్వ పాఠశాల భవనం, 10న మాదారం పాత గ్రామపంచాయతీ భవనం, ఇస్మాయిల్‌ఖాన్‌గూడపాత గ్రామపంచాయతీ భవనం, 11న మర్రిపల్లిగూడ పాత గ్రామపంచాయతీ భవనం, అన్నోజీగూడ డ్వాక్రా భవనం, 12 యంనంపేట్ ప్రభుత్వ పాఠశాలభవనం ఆవరణలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని రైతులు పాల్గొని తమ భూముల సమస్యలపై ధరఖాస్తు చేసుకుంటే భూభారతీ ఫోర్టల్‌ద్వారాపరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు.

## ఘట్‌కేసర్‌లో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, జూన్1, ప్రభాతవార్త:** ఇంటి ముందు నిద్రించిన ఒవ్యక్తి అదృశ్యమైనసంఘటనఘట్‌కేసర్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గతవారం రోజుల క్రితం శివాజీ చౌరావ్ షిండే (40) మహారాష్ట్ర నుంచి బ్రతుకుదెరువు కోసం ఘట్‌కేసర్ పట్టణానికి వచ్చి సాయిబాబా వాహనంలో ఊరురా తిరుగుతూ బిక్షాటన చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. గత నెల 28న రాత్రి 10 గంటల సమయంలో ఇంటి ముందూ పడుకుంటా అని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో షిండే భార్య శివాజీ అనిత షిండే ఆదివారం ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# ఇళ్ళు కట్టుకుంటేనే బిల్లులు మంజూరు

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
### చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ల జూన్ 1, ప్రభాతవార్త :** ఇండ్లు కట్టుకుంటేనే బిల్లులు మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య వెల్లడించారు. ఆదివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూకాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చింది ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. గతంలో ఊర్లో ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు చాలా మంది ఉన్నారని, మళ్లీ ఇప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి హయంలో మళ్లీ గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు కళలు సాకారం కానున్నాయన్నారు. అర్హులైన వారుఎంతమంది ఉంటే అంతమందికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లనుఅందించేందుకుప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ముడిమ్యాల గ్రామానికి ఎన్నినిధులైన మంజూరు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయం ఎన్నికల అనంతరం అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంను అభివృద్ధిచేయడమే పనిగా పెట్టుకున్నామన్నారు. పోల్యూషన్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి సభ్యులు పాండు, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆగిరెడ్డి, లీడ్‌ఇండియా శ్రీనివాస్‌రెడ్డి, పడాలరాములు, శ్రీనివవాస్, గోనేజంగారెడ్డి, పడాలమహేందర్, నరేందర్డ్డి, ఇక్కరెడ్డిగూడ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, జాంగీర్, వెంకటేశంగుప్తా ,శంకర్, మదుసూదన్ గుప్తా, రామచంద్రయ్య పాల్గొన్నారు.



ముడిమ్యాల గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు మంజూరైన ఇళ్ల పట్టాలను అందజేస్తున్న చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య

# పెద్దముల్ మండలంలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు !

### పొంచిఉన్న ప్రమాదాలు పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు

**పెద్దేముల్, జూన్1, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ గ్రామ శివారులోని ప్రధానరొడ్డులో ట్రాన్స్ పార్మర్ల చుట్టుకంచే ఏర్పాటు చేయక పోవడంతో ప్రమాదాలు పొంచియున్నాయని పలువురు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. తాండూరు- వికారాబాద్ ప్రధానరొడ్డు పక్కనకంచే లేకుండా ట్రాన్స్ పార్మర్లను కిందికి ఏర్పాటు చేయడంతో అటువైపు వెళ్ళడానికి రైతులుజంకుతున్నారు.

ప్రధానరొడ్డు పక్కన ట్రాన్స్‌పార్మర్లు ఉండటంతోఎప్పుడు ఏప్రమాదం సంభవిస్తుందో ననిఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీవాహనాలు, ద్వి చక్ర వాహనలు, కార్లు, తదితర వాహనాలు, పశువులు ప్రమాదవశాత్తు టాన్స్‌పార్మరును ఢీ కొడితే జరిగే నష్టం అంచన వేయలేమని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అంతేగాకుండా వర్షానికి చుట్టుపక్కల విద్యుత్ షాక్ తగిలేప్రమాదముందని పలువురు వాపోతున్నారు. పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారులకు విన్నవించిన పెడచెవిన పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. మంబా పూర్ బొంపల్లి గడ్డ శివారులో ఏర్పాటు చేసిన 15 కేవిల సామర్థ్యంగల 3 బుడ్డిల ద్వారా వ్యవసాయబోరు బావులకు కరెంటు సరఫరా కొనసాగిస్తున్నారు.

బుడ్డిలద్వారావ్యవసాయానికి ఇచ్చె కరెంటు సరఫరాను గృహ అవసరాల కోసం రెండు కరెంటు కనెక్షన్‌లు ఇచ్చారు. బోరుబావుల కోసం ఇచ్చిన కరెంటు లైను తీగలుకిందికి వేలాడుతు ఒకదానికొకటి తాకడంతో బుడ్డిలుకాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

దీంతో కరెంటు సరఫరా నిలిచిపోవడంతో అటు రైతులు, ఇటువినియోగదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. వారానికి, పదిహేను రోజులకోసారిఇదేతంతు కొనసాగడంతో ఖర్చులు భారమై పోతున్నాయని రైతులు, వినియోగ దారులు మండిపడుతున్నారు.

సంబందిత సిబ్బందికి విన్నవించిన డబ్బులు ఇవ్వందే ఏ పని చేయడంలేదని ఆరోపిస్తున్నారు. రఫరా అయ్యె కరెంటు కాకుండా తమకు సెపరేటు లైన్ ద్వారా కరెంటు కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు జియా ఉద్దిన్, యాలటినరేష్ కోరుతున్నారు.




మంబాపూర్‌లో కంచే లేని ట్రాన్స్‌ఫార్మర్

# నకిలీ పత్తి విత్తనాల విక్రేతలు అరెస్టు

### 300 కిలోల నిషేదిత విత్తనాలు స్వాధీనం...

**షాద్‌నగర్ రూరల్, జూన్1, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులోని బకర్మన్ గార్డెన్ సమీపంలో ఆదివారం నిషేదిత నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న వ్యక్తులను ఎస్వోటీ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగాపట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు తనిఖీలు నిర్వహించగా ఏపీ 03బిఎల్5204 నెంబర్‌గల హోండా మొబిలియో వాహనంలో 300కిలోలనిషేదితపత్తి విత్తనాలు లభ్యమయ్యాయి.

ఈ మేరకు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా అమరావతి మండలానికి చెందదిన వీర వసంతరావు, ఎన్టీఆర్ జిల్లా చంద్రలపాడు గ్రామ నివాసి అయిన జంపాని నాగేశ్వర్‌రావుతో కలిసి ఈ నిషేదిత విత్తనాలను విక్రయిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. పరిగి పట్టణంలో నివాసం ఉంటున్న జంపాని నాగేశ్వర్ రావు, వికారాబాద్ మండలం ధ్యాచెర్ల గ్రామంలో పొలం కౌలుకు తీసుకొని, దానిని సాకుగా చూపి పక్క రైతులకు నిషేదిత పత్తి విత్తనాలు విక్రయించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు వివరించారు. షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులోని బకర్మన్ గార్డెన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ముగ్గురు రైతులకు ఈ విత్తనాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో షాద్‌నగర్ ఇంఛార్జీ ఏడీఏ నిశాంత్‌కుమార్, ఫరూఖ్‌నగర్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్‌కుమార్, ఎస్సై శరత్, మేడ్చల్ ఏస్వోటీ ఎస్సై ధనుంజయ ఉన్నారు. రైతులు ఇలాంటి నకిలీ విత్తనాలతో మోసపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



నకిలీ విత్తనాలతో పట్టుబడిన వ్యక్తులను చూపిస్తున్న అధికారులు.

## కార్మికుల సంక్షేమం, ఐక్యత కోసం కృషి చేయాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్1:** షాద్‌నగర్‌లోని సెంట్రింగ్‌అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిననెలవారీసమావేశంలోఅసోసియేషననఅధ్యక్షుడు నడికూడ ఆంజేయులు యాదవ్ పాల్గొని మాట్లాడారు.

అనేక ప్రయాసలకోర్చి సెంట్రింగ్ అసోసియేషన్‌కు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని, అందరు ఐక్యంగా ఉండడంవల్లే కార్యాలయం పూర్తి చేయగలిగామని, ఇదేఐక్యతను కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని, కార్మికులసంక్షేమంకోసం అసోసియేషన్ కృషి చేస్తుందని అన్నారు. టేకులపల్లి నర్సింలు, పాత్లావత్ భాస్కర్, పాత్లా వత్‌రమేష్ నాయక్, కె.నర్సింలు, కె.రాజు, అలీ, రవి, మధు,



## రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం


### -వెడల్పుకు హెచ్‌ఆర్‌డిసి మార్కింగ్
### -రూ.30 కోట్లతో రోడ్డు పనులకు శ్రీకారం



రహదారి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. పాత రహదారిని 100 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ రోడ్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌డిసి) నుంచి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయడంతో పనులకు శ్రీకారం చుట్టారు. యంనంపేట్ చౌరస్తా నుంచి మాధవరెడ్డి వంతెన వరకు రెండున్నర కిలోమీటర్లు రోడ్డును ప్రస్తుతం ఉన్న 66 అడుగుల నుంచి 100 అడుగుల మేర వెడల్పు చేసి డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. రోడ్డుకు రెండు వైపులా ఇటీవల సర్వే నిర్వహించిన అధికారులు డివైడర్ నుంచి 50 అడుగుల మేర మార్కింగ్ చేశారు. ధర్మశాల నుంచి మాధవరెడ్డి వంతెన వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ రోడ్డు పనులను పరిశీలించారు. గతంలో పట్టణంలో రోడ్డు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. మాజీ కౌన్సిలర్ కదుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, మైనారిటీసెల్ జిల్లాకార్యదర్శి ఎం.ఎ.రహమాన్, మున్సిపల్ అధ్యక్షులుఎం.ఎ.ఫారూఖ్, నాయకులు ఎండి .అబ్దుల్‌ఖయ్యూమ్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మల్లు రవికి ఘన స్వాగతం



మల్లురవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్, ఏపీ జితేందర్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్1 :** కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని అధిష్టానం ఇటీవల నియమించింది. 70 మందితో కూడిన పలు కమిటీలను ఏఐసీసీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో డాక్టర్ మల్లు రవి ఢిల్లీలో ఈ కార్యక్రమానికి హాజరై ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, తదితరులు డాక్టర్ మల్లురవిని కలుసుకొని స్వాగతం పలికారు. షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, పార్లమెంటరీ యువ నాయకుడు పురుషోత్తం రెడ్డి, తదితరులు డాక్టర్ మల్లురవిని సన్మానించి స్వాగతం పలికారు.

# చిక్కుడు పంటకు తెగుళ్లతో రైతన్నలకు గుబులు

### ఉద్యావన శాఖ అధికారులు స్పందించాలని వినతి

**నవాబుపేట జూన్1 ,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు చిక్కుడు పంటను అధికంగా సాగుచేశారు. గత సంవత్సరం ఈ పంట దండిగా కాసులు కురిపించడంతో ఈ సారి సాగు విస్తీర్ణం అమాంతం పెరిగింది. మే మెదటివారం ఈ పంటను విత్తుతారు మూడు నెలల అనంతరం పంట చేతికోస్తుంది. ఆరు నెలల పాటు దిగుబడి వస్తుంది. అయితే పంటకు తెగులు సోకి పసుపు పచ్చగా మారుతోందని ప్రస్తుతం పూత దశలో పంట ఉందని ఈ నేపథ్యంలో రైతులకు గుబులు పట్టుకుంది. విరివిగా రోగనిరోధక మందులను పిచికారి చేస్తున్నారు.

అయినప్పటికీపంటలోమార్పు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉధ్యాన వన శాఖ ద్వారా ఏలాంటి సూచలు, సలహాలు అంధిచే నాథుడు లేరనివారువిచారంవ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి శాత్రవేత్తలకు వివరించి పంటను కపాడాలని, ఇప్పటికే అధికమొత్తం పెట్టు బడి పెట్టామని దాదాపు ఎకర భూమిలో చిక్కుడు పంట సాగు చేయాలంటే 70 వేల రూపాయల వరకు పెట్టుబడి వస్తుందని ఇప్పటికే అధిక మొత్తం పెట్టుబడి పెట్టామని పలువురు రైతులు తెలిపారు. ఆయా రకాల వంగడాలను రైతుల ఆసక్తి మేరకు కంపెని విత్తనాలను కోనుగోలు చేసి నీటి పారుదల సౌకర్యం ఉన్న భూముల్లో పంటను సాగు చేస్తారు.

కొన్ని 40 రోజుల్లో పంట వస్తుంది ఒకే తెంపుతో ఈ పంట పూర్తవుతంది. ఈ రకాన్ని కొందరు, మూడు నెలలకు పంట ప్రారంభమై ఆరు నెలల వరకు దిగుబది వచ్చే చిక్కుడు రకాన్ని అధికంగా రైతులు ఈసారిసాగు చేశారు. అకాలవర్షాలు కొంతమేరకు కారణం కావచ్చని కొందరు రైతులు భావిస్తున్నారు. నకిలి విత్తనాలై ఉండవచ్చని కొందరు రైతులు భావిస్తున్నారు. రైతులు గట్టేక్కాలంటే అధికారులు, శాత్రవేత్తలు క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని తగిన సూచనలు, సలహాలు అంధించి చిక్కుడు పంటను కాపాడాలని రైతులు కోరుతున్నారు.




మాట్లాడుతున్న శివరాజ్

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకేనా..!

### సిపిఎం నేత గుగులోతు శివరాజ్

**హుస్నాబాద్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులకా లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తుందా అని సిపిఎం పార్టీ నియోజకవర్గ నాయకులు గుగులోతు శివరాజ్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను రాజకీయాలకు అతీతంగా అర్హులకే అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల నియోకవర్గ వ్యాప్తంగా 3500 మందికి ఇందిరమ్మ ఇళ్లు ప్రకటించగా అందులో సగానికిపైగా కాంగ్రెస్‌నాయకులు, వారు ఫైరవీలు చేసిన వారికే మంజూరు చేశారని ఆరోపించారు. ఈ లబ్దిదారుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి పెట్టాలని అంతే కాకుండా రాజీవ్ యువ వికాసం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని వారికి ఎలాంటి ఆంక్షలు, ఫైరవీలు లేకుండా యూనిట్లను కేటాయించాలన్నారు . ఈ పథకంలో సైతం అర్హులను పక్కన పెట్టి కార్యకర్తలు, నాయకులకు నచ్చిన వారి పేర్లను మాత్రమే ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు . సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందించే విషయంలో స్పష్టత, గందరగోళం సృష్టిస్తూ యువతను మోసం చేయవద్దన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు కాకుండా ఇష్టం వచ్చిన వారికి ఇస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. సమావేశంలో నాయకులు గుగులోతు రాజు నాయక్, భూక్య భాస్కర్, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సారవంత భూములతో అధిక దిగుబడులు

### ఐఐఎంఆర్ శాస్త్రవేత్త సేవ నాయక్


కిషన్‌నాయక్‌తండాలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**సిర్గాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** పంటల అధిక దిగుబడులకు భూములు సారవంతమై ఉండాల్సిన అవసరం ఉందని ఐఐఎంఆర్ సంస్థ శాస్త్రవేత్త సేవనాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కిషన్ నాయక్ తండాలో వికసిత కృషి సంకల్పం అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించారు ఖరీఫ్ పంటల సాగులో రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తలపై వివరించారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత


హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

**మర్కుక్, జూన్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తిలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరవుతానని తెలిపినట్లు బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

### -దేశబోయిని నర్సింలు


క్రీడాకారులతో కలిసి మాట్లాడుతున్న దేశబోయిని నర్సింలు

**గజ్వేల్ టౌన్, జూన్ 1 (ప్రభాతవార్త):** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనంనుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువ జన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా యువజన మరియు క్రీడల సంక్షేమ శాఖ సహకారంతో వ్యాయామ ఉపాధ్యాయుడు, ఫుట్‌బాల్ కోచ్ ఎర్రవాడ నగేష్ ఆధ్వర్యంలో గజ్వేల్ స్టేడియంలో జరుగుతున్న ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని పట్టించుకోకుండా పట్టుదలతో ఆడితే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రస్తుత సమాజంలో బాలలకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి స్వీయ రక్షణకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. బాలలు గొప్ప ఆశయం ఏర్పర్చుకొని సాధన దిశలో ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు బానిసలై చిన్న చిన్న విషయాలకు కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. ఫుట్‌బాల్ వేసవి శిబిరంలో క్రీడాకారులు మంచి మెలకువలు నేర్చుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ నగేష్, రాజు, భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**మర్కుక్, జూన్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన బక్కల ఎల్లయ్య ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.42వేల చెక్కును ఆదివారం మాజీ ఎంపిటిసి కృష్ణయాదవ్ లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు సంతోష్ యాదవ్, మహేష్‌యాదవ్, పడిగ వెంకటేష్, బక్కల శరత్, వర్గంటి నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైరవీలతోనే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు


మాట్లాడుతున్న శంకర్‌బాబు

**హుస్నాబాద్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త**

నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో కాంగ్రెప్ నాయకులు ఫైరవీలు చేసినవారికి మాత్రమే ఎంపికచేశారని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు ఆరోపించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను వారికి మంజూరు పత్రాలు ఇచ్చేవరకు జాబితాను బయటకు ప్రకటించకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు. పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దాదాపు 2వేల మంది దరఖాస్తు చేసుకోగా స్థానిక ఎమ్మెల్యే, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 144 మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లుమంజూరైతే వాటాగా హుస్నాబాద్‌కు 437 ఇళ్లు రావాల్సి ఉందని అందులో ఇండ్లు మంజూరు కోసం లబ్దిదారులకు 400 చదరపు అడుగుల నుండి 600 చదరపు అడుగుల వరకు భూమి ఉండి అందులో నిర్మిస్తేనే బిల్లులు వస్తాయని లేకపోతే బిల్లులు ఇవ్వమని నిబందనలు పెట్టడం సబబుకాదన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మంత్రి పొన్నం మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని హుస్నాబాద్ ప్రజలకు మాటఇచ్చి ఇప్పుడు ఇచ్చిన 144 మంది లబ్దిదారులలో కేవలం 10 నుండి 20 మంది వరకే అర్హులకు ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పెట్టిన నిబందనల వల్ల ఉమ్మడి కుటుంబాలు, కుటుంబంలో ఐదుగురి కంటే ఎక్కువ మంది ఉన్న వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల విషయంలో మరోసారి ఆలోచించి లబ్ధిదారులకు నచ్చినట్లుగా ఇళ్లుకట్టుకునేలా నిబందనలు సడలించాలని డిమాండ్‌చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్దిదారుల జాబితాను సైతం విచారణ చేసి అనర్హులను తొలగించి అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, వెంకటేష్, రాంప్రసాద్, నాగార్జున్, నరేష్, రాజేందర్‌చారీ, నాగరాజు, యాదగిరి, అరుణ్, బాలయ్య, అశోక్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రతిష్ట మహోత్సవంలో విగ్రహాలకు పూజలు చేస్తున్న హరీష్‌రావు

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ మంత్రి

**మర్కుక్, జూన్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు హాజరైన అతిథులకు శాలువాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మర్కుక్ మండల మాజీ ప్రజాప్రతినిధులు పాండుగౌడ్, యెంబరి మంగమ్మ రాంచంద్రం, కరుణాకర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ముదిరాజ్ సంఘం నాయకులు బాల్‌చంద్రం, సత్యం, స్వామి, మాజీ ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి


కార్పొరేటర్‌కు వినతిపత్రం అందచేస్తున్న విద్యుత్‌నగర్ కాలనీవాసులు

**రామచంద్రాపురం, జూన్ 1, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కాలనీవాసులు ఆధివారం కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్ రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ కాలనీలో వర్షపు నీటి కాలువల్లో డిసిల్టింగ్ పనులు చేయాలని, దోమల బెడదతో పడరానిపాట్లు పాడుతున్నామన్నారు. దోమల మందు పిచికారి చేయాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని, కొత్త పైప్‌లైన్ వేస్తే కాని సమస్యల పరిష్కారం కాదన్నారు. సమస్యలను విన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కాలనీలో డిసిల్టింగ్ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, అండర్ గ్రౌండ్ డ్రైనెజి పనుల కొరకు ప్రతిపాదనలు పంపుతామని, నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కారం అయ్యేల చొరవ తీసుకుంటామని కాలనీ వాసులకు కార్పొరేటర్ హామి చేశారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ

**నర్సాపూర్ జూన్ 1, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని విజన్ వృద్ధాశ్రమంలో ఆదివారం బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ అధ్వర్యంలో వృద్ధులకు బట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈమేరకు పాపగారి రమేవ్‌గౌడ్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన తండ్రి అయిన పాప గారి యాదాగౌడ్ చేతుల మీదుగా వృద్ధులకు బట్టలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాపగారి రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఏదో చేయాలన్నా తపనతో తనకు తోచినంత సహాయాన్ని వృద్ధులకు ఈసహాయాన్నిఅందించినట్లు తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సాపూర్ జూన్ 1, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ మూడురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు తమ ఆప్తమిత్రుడు అకాల మరణం చెందినందున ఆ కుటంబం వీధిన పడకుండా తమ వంతు సహా యంగా మృతుడు రాజ్‌కుమార్ స్నేహితులు ఆదివారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండె శివకుమాంర్, మల్లేశం గౌడ్, అంజయ్య, ఇతర మిత్రులందరూ కలసి మిత్రుడు రాజకుమార్ కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు.

## మైమరపించిన రాగాల రఘునాధాంజలి

**రవీంద్రభారతి, జూన్ 1 ప్రభాతవార్త :** విశ్వవిఖ్యాత హిందూస్తానీ శాస్త్రీయ సంగీత విద్వాంసుడు పండిట్ రఘునాథ్ తలేగౌకర్‌ను సంస్మరణలో ఆయన కుటుంబ సభ్యులు శాస్త్రీయ సంగీత రాగాల ఆలాపనతో ఘనంగా అంజలి ఘటించారు. మృధుల ఫౌండేషన్, రఘునాధ్ తలేగౌకర్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో రఘునాధాంజలి పేరిట నిర్వహించిన సంగీత కార్యక్రమం ఆహుతులను మైమరపించింది. ముఖ్యంగా డా. గిరీంద్ర తలేగౌకర్, ప్రతిభ తలేగౌకర్, డా. మేఘా తలేగౌకర్, శుభ్ర తలేగౌకర్‌ల శాస్త్రీయ సంగీత కచేరి వీనులవిందు చేసింది. జతిన్ నాగ్రాణి, మృదునిశేష్‌లు ఆలపించిన కీర్తనలు ఆకట్టుకున్నాయి. అనంతరం సి.ఎం.సాయికార్తీక్, టి.శ్రీహరిల తబలా జుగల్ బందీ సంగీతప్రియులను ఉర్రూతలూగించింది. పండిట్ రఘునాథ్‌కు నివాళులర్పించి ప్రముఖుల్లో బెనారస్ సురానా సంగీత విద్వాంజులు పండిట్ ఆశిష్ నారాయణ్ త్రిపాఠీ, కూచిపూడి నాట్యకళాకారిణి, ప్రముఖ వైద్యనిపుణురాలు డా. సంఘమిత్ర, తబలా విద్వాంసుడు టి.జైకిషన్ తదితరులున్నారు. చివరిగా కళాకారులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు అందజేశారు. మృదుల ఫౌండేషన్ రవినిశేష్ సభాసమన్వయం కావించారు.


శాస్త్రీయ సంగీత ప్రదర్శనల్లో ఒక దృశ్యం


వెల్టూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నిర్మలజగ్గారెడ్డి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆదివారం టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా సొంత ఇల్లు నిర్మించుకుందామన్న పేదల ఆశలను ఆ ప్రభుత్వం అడియాశాలు చేసిందని, నాటికలలను నేడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకారం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, డైరెక్టర్లు శివకుమార్, యూసుఫ్, శైలేందర్‌రెడ్డి, ఆత్మకూర్ శేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న మాజీ ఎంపిటిసి సభ్యులు ఒగ్గ శ్రీనివాస్, వెల్టూర్ గ్రామ నాయకులు ప్రభు, నవీన్, మల్లన్న, సామెల్, నర్సింలు, పంచాయితీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ ఏఈ రేష్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.

## కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

### -కార్మిక సంఘం ఎన్నికల సభలో చుక్క రాములు



మాట్లాడుతున్న సిఐటియు అధ్యక్షులు చుక్క రాములు

**జహీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** మహీంద్రా అండ్ మహీంద్రా కార్మికులకు మెరుగైన వేతనం ఉప్పందం, సౌకర్యాలు సాధించిన ఘనత సిఐటియుదే అని, అందుకు ఎన్నికల్లె సిఐటియును గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, మహీంద్రా అండ్ మహీంద్రా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ చుక్కరాములు అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని పట్టణంలోని ఉత్తమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహేంద్రా కార్మాగారంలో ఈ నెల 5వ తారీఖున జరిగే పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలను పురష్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఐఎన్‌టియుసి నాయకులకు కనీసం కార్మికుల పట్ల అవగాహన లేదని ఎద్దేవ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో సిఐటియుకు ఎవరూ సాటిరారన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేశం, నాయకులు మహిపాల్, రాజిరెడ్డి, కనకారెడ్డి, నారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కంగ్టి జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

**కంగ్టి, జూన్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2007-08 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో విద్యను ఆర్జించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒక చోట చేరుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా రోజును గడిపారు. నాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, శివకుమార్, ఆంజనేయులు, సంగ్రామ్, అలీమ్, విజయ్‌కుమార్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల అందజేత

**చిన్నశంకరంపేట, జూన్ 1,ప్రభాతవార్త:** మండల పరిధి మాందాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముదాసు కుమార్తె వివాహానికి జాతీయ మానవహక్కుల మండల కమిటీ ఆదివారం నాడు పుస్తె మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామోదర్, ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

కంగ్టి, జూన్ 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంగ్టి గ్రామానికి చెందిన రాజప్ప శెట్కార కుమార్తె వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నగేష్‌కుమార్‌శెట్కార్‌తో పాటు నానగ్‌నాథ్, మాజీ సర్పంచ్ రాజప్ప, కంగ్టి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్‌రెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింలు, సంతోష్‌రెడ్డి, మొగులప్ప, చంద్రశేఖర్‌రెడ్డి వెంట సొసైటీ డైరెక్టర్ కుపేందర్‌రెడ్డి, నాయకులు దావీద్, మెండే సంతోష్‌రెడ్డి, దయనంద్, బి రాజు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్‌కు నిజాంపూర్(కె) ఉపాధ్యాయులు ఎంపిక

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల అభివృద్ధిలో వివిధ అభ్యాసనా పద్ధతులు (బెస్ట్ ప్రాక్టీస్)లో మండల పరిధిలోని నిజాంపూర్ (కె) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయురాలు సునీత ఎంపికైనట్లు మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి నూతన అభ్యాసన ప్రక్రియ ప్రదర్శనలకు సంబంధించి జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో 29 మంది ప్రదర్శనలో పాల్గొనగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి నలుగురిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని, నలుగురిలో ఇద్దరు నిజాంపూర్ పాఠశాల ఉపాధ్యాయులు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలతో పాటు మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ సదరు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

## 3 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 3వ తారీఖు నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ఎం.ఎస్తేర్ అనిత తెలిపారు. ఈ నెల 3న పుల్‌కుర్తి, కమలాపురం, 4న మైకోడ్, తిమ్మాపూర్, 5న రానాపూర్, షెలగిర, 6న దూదగొండ దావ్వూరు, 8న గేటలింగంపల్లి, ఎల్లోయి, 10న మనూర్, అతిమ్యాల, 11న మొగుదాంపూర్, తొర్నాల్, 12న బోరంచ, ఎన్జి హుక్రానా, 13న ఉసిర్కెపల్లి, మనూర్, 16న ఇస్లాంపూర్, బెల్లాపూర్, 17న ధన్వార్, బాదలగామ, 18న రాయిపల్లి, దోసపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ యం ఎస్తేర్ అనిత సూచించారు.

### సిర్గాపూర్ మండలంలో...

**సిర్గాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 3వ తేదీ నుంచి భూ భారతిపై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ పేర్కొన్నారు. గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సు గ్రామసభలో ఆధార్ కార్డు, కొత్త పట్టా పాస్‌పుస్తకం, పాత దస్తావేజులు, భూమికి సంబంధించిన రికార్డుల వివరాలు తెచ్చి దరఖాస్తులు చేసుకుంటే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ మండల రైతులకు సూచించారు.

### బెజ్జంకి మండలంలో...

**బెజ్జంకి, జూన్ 1, ప్రభాతవార్త :** మండలంలో ఈనెల 3 నుంచి 20వ తేదీవరకు భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రెండు గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. నప్రతి గ్రామంలో పాల్గొనే బృందంలో తహశీల్దార్, మరొక బృందంలో డిప్యూటీ తహశీల్దార్‌లు రైతుల దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. భూ యాజమానులు, రైతులు,తమ భూమి రికార్డుల నుంచి ఏవైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాక పోయినా సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. జూన్ 3న తిమ్మాయిపల్లి, ముత్తన్నపేట, 4న గుగ్గిళ్ల,బెజ్జంకి క్రాసింగ్‌రోడ్డు, 5న గుండారం, నర్సింహపల్లిలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 6న పెరుకబండ,దాచారం 9న వీరాపూర్,రాంసాగర్, 10న వడ్లూరు, పోతారం, 11న బేగంపేట, చీలాపూర్, 12న తలారివానిపల్లి, చీలాపూర్‌పల్లి, 13న తోటపల్లి, బెజ్జంకి, 16న దేవక్కపల్లి, లక్ష్మీపూర్, 17న కల్లేపల్లి, 18న గూడెం,19న గాగిల్లాపూర్, 20న రేగులపల్లి గ్రామాలల్లో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 4న మామిడి పండ్ల వేలం

**కంది, జూన్ 1, ప్రభాతవార్త:** కందిలోని జిల్లా కారాగారం ఆవరణలోని మామిడి చెట్ల మామిడి పండ్లను ఈ నెల 4న వేలం వేస్తున్నట్లు కారాగార కేంద్రం పర్యవేక్షణ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే బహిరంగ వేలం పాటలో పాల్గొనే వారు చెట్ల సంరక్షణలో అనుభవం కలిగి ఉండాల్సి ఉంటుందని, ఏదైనా రైతు గుర్తింపు కార్డు ఉండాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు ప్రతులతో వేలానికి ఒక గంట ముందు రూపాయలు 5 వేలు తీసుకుని ధరఖాస్తుతో హాజరుకావాలన్నారు. వేలం పాటలో దక్కించుకున్న రైతు మిగతా సొమ్మును చెల్లించి పంటను స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వేలం పాటను దక్కించుకుని మిగతా సొమ్ము చెల్లించకుంటే ధరవాత్తు సొమ్ము తిరిగి చెల్లించడం జరగదని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9494632158/9494632159లను సంప్రదించాలని సూచించారు.

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం కావడంతో పాటు విద్యసంస్థల వేసవి సెలవు దినాలు ముగియడంతో పిల్లలతో పాటు తల్లిదండ్రులు ఆలయానికి ఉదయం నుండి పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఆలయ ఇన్‌చార్జి ఈఓ వి.రంగారావు, ప్రధాన అర్చకులు శివప్ప శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలను డప్పుచప్పుళ్లతో ఆలయం చుట్టూ ఊరేగించి అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈఓ సిబ్బందితో తాగునీటితో పాటు మౌలిక వసతులు కల్పించారు. ఈ కార కృక్రమంలో ఆలయం జూనియర్ అసిస్టెంట్ వేంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

**హుస్నాబాద్ టౌన్, జూన్ 1, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి బస్టాండ్‌లో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న ప్రయాణికుని సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేసి నిజాయతీ చాటుకున్నారు ఆర్టీసీ సిబ్బంది. వివరాల్లోకి వెళ్తే ఆదివారం హుస్నాబాద్ డిపో బస్‌లో కోహెడ మండలంలోని సముద్రాల గ్రామం నుండి హుస్నాబాద్ వరకు ప్రయాణం చేసిన చెంచు లక్ష్మన్ అనే యువకుడు తన సెల్‌ఫోన్‌ను బస్టాండ్‌లో పోగొట్టుకున్నాడు. అయితే సెల్‌ఫోన్‌ను గమనించిన కండక్టర్ కె తిరుపతి సెల్‌ఫోన్ తీసుకుని బస్టాండ్ కంట్రోలర్, సెక్యూరిటీ వారితో కలసి స్వాదీనం చేసుకుని ప్రయాణికున్ని పిలిపించుకుని తిరిగి వారికి సెల్‌ఫోన్‌ను అందజేసి నిజాయతీ చాటుకున్నారు. విషయం తెలుసుకున్న ప్రయాణికులతో పాటు డిపో మేనేజరు వెంకన్న తమ సిబ్బందిని అభినందించారు.

## రైతులకు వ్యవసాయంపై శాస్త్రవేత్తల అవగాహన

**కంగ్టి, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగూర్ (కె), నాగూర్ (బి) గ్రామాల్లో ఆదివారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు వ్యవసాయంలో పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ చిరుధాన్యాల పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ డి సేవనాయక్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించి ఉపయోగాలపై వివరించారు. చిరుధాన్యాలలో ఉండే పోషకాల గురించి అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వ్యవసాయ పథకాలపై వివరించారు. జొన్న పంట సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి హరీష్‌పవార్ మాట్లాడుతూ వ్యవసాయ ఇన్‌పుట్‌ల కొనుగోలు చేసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తూ కొనుగోలు చేసిన సరుకుల రశీధులను పంటలు చేతికి వచ్చే వరకు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. లైసెన్స్ కలిగిన డీలర్లవద్దే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. చీడపీడల నివారణ, తెగుళ్ల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వినియోగించాల్సిన మందులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, కెవికె ఫాం మేనేజర్ శ్రీకాంత్, లక్ష్మన్, ఎస్ఎస్ఎస్ఎం 2, వాటర్ షెడ్ సిబ్బంది, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

